


1977 పింగళ సంవత్సర దీపావళి
కథల పోటీలో రు. 1000/-
మొదటి బహుమతి పొందిన కథ

గ్లాసు పగిలింది.

పగిలిన గ్లాసు ఈ చిన్న పట్టణంలో వున్న ఒక్కగానొక్క పెద్ద కొట్లో కొన్నదీ, తక్కువ ఖరీదైనదీ ఏం కాదు.

అది బొంబాయి మహానగరం నుంచి ఎంతో జాగ్రత్తగా తెప్పించినది. ఎంతో ఖరీదైనదీ కళాత్మకమైనదీ.

# పి. సత్యవతి

# గ్లాసు పగిలింది



అటువంటప్పుడు అమ్మాజీగారికి దుఃఖం వచ్చిందంటే రాదామరి! దుఃఖంతో పాటు ఆ గ్లాసు పగలగొట్టిన వాడిమీద ఎంత కోపం రావాలి. కానీ, కోపం రావడానికి అది సమయమా? ఓ చెంప వీలర్ అండ్ వీలర్ కంపెనీ జనరల్ మేనేజర్ గారూ, వారి సతిమణిగారూ డిన్నర్‌కి వస్తున్నారు. ఇల్లంతా సర్ది అలంకరించడం, వారికి భోజనం లోకీ భోజనం ముందుకీ అనువైన పదార్థాలు తయారు చేయించడం, వారి సతీమణికి సన్మానం ఏర్పాట్ల కోసం బజారుకి వెళ్ళడం - ఇల్లా ఊపిరాడకుండా సతమతమౌతూ వుంటే - అందులోనే ఈ కష్టం వచ్చిపడింది.

ఆ కష్టం ఎప్పుడొచ్చింది?

ఏర్పాట్లన్నీ పూర్తి చేసుకుని, యుడికొలన్ వేసుకున్న వేడినీటి స్నానం చేసి, జరీ పువ్వుల వెంకటగిరి చీర కట్టి, ముఖానికి లైట్‌గా మేకప్ వేసుకుని కంటికింద షేడూ వగైరా తీర్చి దిద్దాక - అప్పుడు గ్లాసు పగిలింది.

అసలే బి. పి. ఇరవై పాయింటు పెరిగిందని డాక్టర్ చెప్పేడు. ఆవేశం మేకప్‌కి చేటని అందరు ఆడవాళ్ళకి మల్లేనే అమ్మాజీకీ తెలుసును. అందుకోసమని, తెల్ల జరీపువ్వుల వెంకటగిరి చీరె కట్టిన అమ్మాజీగారు గ్లాసు పగలగొట్టిన "ఎదవ సచ్చినోడి" మీద చెయ్యెత్తబోయి మళ్ళీ పెద్దల సూక్తి జ్ఞాపకం తెచ్చుకుని శాంతం వహించి, దెబ్బల్లో చూపలేని ఫోర్సుని తిట్లల్లో చూపించి, తిట్లకి కూడా చెమట పడుతుందని తెలిసిన తరువాత ఫ్యాన్ క్రింద కూర్చునుండి పోయేరు.

అవునూ - ప్రస్తుతానికి ఆరు గ్లాసులు కావాలా మరి - ఆరోది పగిలింది. దాన్ని దేంతో సబ్‌స్టిట్యూట్ చేసినా బావుండదు- ఎంత ఖరీదైంది.

ఇప్పుడారోగ్లాసు ఏది వుంచాలి. ఎలాగెలాగ అని ఆలోచిస్తూండగా, ఏర్పాటెంత వరకు వచ్చాయని ఫోన్ చేసేరు వినోద్ బాబుగారు. వినోద్ బాబుగారి గొంతువినగానే ప్రాణం లేచివచ్చిన అమ్మాజీగారు తన కొచ్చిన ఆరో కష్టాన్ని వెళ్ళబోసుకున్నారు.

"విజయ యింట్లో లేవంటే ఈ గ్లాసులు. డ్రయివర్‌ని పంపి తెప్పించలేకపోయావా?" అంటూ ఎంతో విలువైన సలహా యిచ్చి తమ గొప్పతనాన్ని మరో మారు రుజువు చేసుకున్నారు వినోద్ బాబుగారు. అవును- వెనకోసారి విజయవాళ్ళూ, తామూ కలసి సరదాగా బొంబాయి వెళ్ళినప్పుడే కదూ ఈ గ్లాసులు కొనుక్కొచ్చింది. ఎవరో స్మగ్లర్ దగ్గర సెంట్లూ, సబ్బులూ వున్నాయంటే వాడింటికి వెళ్ళి. అటునుంచొస్తూ క్రోకరీ షాపులో కొన్నారు. తన దొట్టి మట్టి బుర్ర - ఎంతైనా వినోద్ మామయ్య బుర్ర అమోఘం - ఎంత తెలివీ, దక్షతా లేకపోతే ఇన్ని బిజినెస్‌లు చేయగలుగుతున్నారు.

వీలర్ కంపెనీ డీలర్‌షిప్ కాని వచ్చిందంటే ఏడు కొండలవాడి దయవలన. ఊరి చివర వేస్తూన్న మేడకి ఫైనల్ టచెస్ యివ్వొచ్చు - స్వంత ఊర్లో వున్న ఇల్లు హోటల్‌గా మార్చవచ్చు - ఏదీ - డబ్బు బొత్తిగా పెగలక, ఎక్కడివక్కడే వుండిపోయాయి.

గృహస్థు ఎన్ని మర్యాదలు చేసినా గృహిణి దానికి తగ్గట్లు మెసిలితేనే ఆ సంసారం మూడు మేడలు, ఆరు బ్యాంక్ ఎకౌంట్లుగా వర్ధిల్లుతుందని పెద్దలు చెప్పేరు.

అమ్మయ్య విజయ ఇంట్లోనే వుంది. బట్టల కొట్టుకీ, ఫ్యాన్సీషాపుకీ, హిందీ సినీమాకీ వెళ్ళలేదు. ఈ వేళప్పుడు ఆ మహాతల్లి ఇంట్లో వుండడం అదృష్టం కలిసొచ్చే రోజులొస్తే అన్నారంతే. అతిథిగారి సతి

మణిగారికి పెట్టడానికి మంచి పట్టుచీరె కూడా తొందరగానే దొరికింది. అన్నీ మంచి శకునాలే.

"ఇంత భాగ్యానికి మళ్ళీ మీ డ్రయివర్ ఎందుకూ? నేనే పంపిస్తా" అని చెప్పింది విజయ.

అమ్మాజీగారి కష్టానికి తాత్కాలికంగా పరిష్కారం దొరికింది. అయినా మైగాడ్ అంత కాస్ట్లీ గ్లాసు పగలడమా? అందులో ఆ వెధవ చేతిలో; ఆ లోచెలా భర్తీ అవుతుంది.

తెలివిగలవారు – ప్రాజ్ఞులు – ఎప్పటి అవసరాలు అప్పుడు చూసుకుంటూ, "టేకిట్ ఈజీ" పద్ధతిగా వుంటారనీ అలా వుంటేనే జీవితం 'స్మార్ట్'గా వుంటుందనీ వినోద్‌బాబుగారు చెబుతూంటారు. అందుకొసమే అమ్మాజీగారు తన కష్టాన్ని తొక్కిపెట్టి, జరుపవలసిన కార్యక్రమానికి ఆయత్తం అయేరు. అది 'స్మార్ట్' పీపుల్ లక్షణం కదామరి!

అంటేతుకేం తెలుసు ఆవకాయ రుచని, పల్లెటూర్లో గొడ్లని తోలుకు బ్రతికి వచ్చిన వెధవకి కట్‌గ్లాసు గొప్పతనం ఎలా తెలుస్తుంది! తోపీ తనే తోముదామనుకుంటే – ఇంట్లో ఇద్దరు పని మనుష్యుల్ని పెట్టుకుని బి.పి. పేషంటూ, గుండెదడ మనిషీ అయిన తను గ్లాసులు సబ్బువేసి కడగగలదా? ఎన్ని పనులని చేయగలదు? బజారుకే వెళ్ళగలదా? వంటలే వండించగలదా? ఇల్లే సర్దించగలదా? ఫోన్‌లకే సమాధానం చెప్పగలదా? అక్కడికీ తను చాలా తెలివిగలదీ, చదువుకున్నదీ. ఎరిస్టోక్రాటిక్ బ్రింగ్ అప్‌లో నుంచీ వచ్చిందీ అయినందువల్ల ఎంతో స్మార్ట్‌గా అన్నీ నిర్వహించుకుని వస్తూంది.

కనుక క్రొత్త గ్లాసు లైనా సరే పార్టీలో టేబిల్ మీద పెట్టేటప్పుడు తళ తళ మెరుస్తూ, గృహిణిగారి పరిశుభ్రతనీ, ఆవిడ తెలివితేటల్నీ ప్రతిబింబిస్తూ వుండాలి గనుక, అవి తళ తళ మెరవడానికి సబ్బు పొడితో తోమాలి. జాగ్రత్తగా, త్వరగా రెండు నిమిషాల్లో తోమి తుడిచి ట్రేలో అమర్చాలి. చిన్న కుర్రవాడు చాకులాగా, స్మార్ట్‌గా వుండాలి.

స్మార్ట్‌గా వుండాలని అమ్మగారు రోజుకి రెండు వందల సార్లు చెబుతారు – 'స్మార్ట్' అంటే పన్లు త్వరగా చెయ్యాలని అర్థం అయింది వాడికి. త్వరగా చెయ్యాలి – జాగ్రత్తగా చెయ్యాలి – శుభ్రంగా చెయ్యాలి – పనులన్నీ ఇలాగే చెయ్యాలి– అందుకే గ్లాసు పగిలింది.

పగిలితే పది తిట్లూ, అయ్యగారి చేతిలో రెండు మొట్టికాయలు తింటె ఆ గండం గడిచిపోవును. కానీ అదలా జరగలేదు. అంగుళం పొడుగు గాజు ముక్క అరచేతిలో దిగిపోయింది. "ఎదవ సచ్చినాడి" ఎర్రటి రక్తం తెల్లటి సబ్బు నురుగులో కలిసింది. సబ్బు నురుగు తూములోనుంచీ తెల్లగా ఎర్రగా ప్రవహిస్తోంది. గ్లాసు పగిలిందన్న వెర్రి భయం గాయానికి ప్రథమ చికిత్స అవసరం అన్న ప్రాథమిక సూత్రాన్ని మింగేసింది. గ్లాసు పగిలిందన్న వెర్రికోపం కూడా మనిషి గాయానికి మందు అవసరమన్న చిన్న వివేకాన్ని మింగేసింది– కాగా గాయం మిగిలింది. 'ఎదవ సచ్చినోడి' వయస్సు పన్నెండేళ్ళు- వాడికి తిట్లంటే పట్టదు – అవి భోజనం అరగడానికి డైజెస్టివ్ ఎన్జైమ్‌లాగ రోజూ అమ్మగారు ఒక్కొ మోతాదులో ఇస్తూనే వుంటారు- దెబ్బలన్నా భయం లేదు – చిన్నప్పుడు అమ్మ చేతిలో మస్తుగా రుచి చూసి వుండడం వలన తిండితో పాటు దెబ్బలుకూడా సమానంగాయిచ్చి పెంచింది– పెద్దైనాక దెబ్బ భయంలేకుండా. కనుక గ్లాసు పగిలితే జరిగే సంఘటనలు, ఫలితాలు, పరిణామాలు వాడు ఊహించలేనివీ– భరించలేనివీ! ఏంకావు – కాకపోతే అరచేతిలో మంచి వస్తూన్న రక్తం ఆగడం లేదు – అదిమిపెట్టినా ఆగడం లేదు – పని ఆగితే అమ్మగారు వూరుకోరు – అందుకోసం వాడి సీనియర్ కొలీగ్ సుబ్బులు దగ్గరకెళ్ళి తన వేదన వెళ్ళబోసుకోగా, ఆవిడ ఆ గాయంమీద మొక్కల్లోనుంచి ఇంత మట్టితెచ్చి వేసి, ఓ పాతగుడ్డపీలిక చుట్టి, ప్రాథమిక వైద్యం చేసి, "జాగరత లేదంట్రా ఎదవ సచ్చినోడా!" అని ప్రేమగా దీవించింది.

రక్తం కట్టింది కానీ గాయం మంట తూనే వుంది.

అతిథులకి స్వాగతం చెప్పి అమ్మగారు లోపలికి వచ్చే వేళకి చేతికి మురికి గుడ్డ కట్టుతో ఎదురైనాడు "ఎదవసచ్చినోడు–" అప్పు డావిడలోని తెలివిగల గృహిణి మేల్కొని, ఆ మురికి కట్టుతో వాడ్ని సెర్వింగ్‌కి పంపితే అతిథు లేమనుకుంటారు?" అని వెక్కిరించింది. వెంటనే ఆవిడ బీరువాలోనుంచీ ఇంత దూదీ, గాజూ తెచ్చి గాయం కడిగించి సుబ్బులు చేత కట్టు కట్టించి వాడి మురికి బటలు విప్పించి వాడి చేత మంచి బట్టలు ధరింపజేసి మరోమారు 'స్మార్ట్'గా వుండాలని హెచ్చరించి, "నువ్విక్కడే డ్రాయింగ్ రూం దగ్గర వుండాలి– నేను చెప్పి చెప్పగానే అన్నీ తెచ్చివ్వాలి–" అని పురమాయించింది దాంతో గాయం మండుతోందని వాడు మర్చిపోయేడు – అమ్మగారు చెప్పినట్లు వాడికి గాయాన్ని గుర్తు చేసుకోడానికి 'టైం' లేదన్నమాట – ఫలానా కంపెనీ జనరల్ మేనేజర్‌గారు ఉత్తర హిందూస్థానం వారు. వారి సతీమణిగారూ అంతే–

---

మొదటిసారిగా నా కథ "తెలుగు స్వతంత్ర"లో ప్రచురింపబడింది. అప్పటి నుంచి అప్పుడప్పుడు చాలా కథలు వ్రాశాను. "బ్రతుకుబాట, అన్నపూర్ణ, పద్మవ్యూహం, మత్రిసీడ" నా నవలలు. "ఆంధ్రప్రభ" ఆదివారం పంచికలో ఫీచర్ వ్రాశాను.

మా ఊరు కొలకలూరు. ప్రస్తుతం




వుండడం విజయవాడలో. చిన్నప్పుడు కలలు కన్న చిన్న చిన్న ఆదర్శాలని ఆచరణలో పెట్టడానికి ప్రయత్నిస్తూ, అందులో కొంతవరకు కృతకృత్యురాలిని కాగలిగాననే అనుకుంటున్నాను.

ఆంగ్ల సాహిత్యం అభిమాన విషయంగా పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేశాను.

"గ్లాసు పగిలింది"కి ప్రథమ బహుమతి ఇచ్చి. నేనుకూడా బాగానే వ్రాయగలను" అనే ఆత్మ విశ్వాసాన్ని కలిగించిన "ఆంధ్రజ్యోతి కి కృతజ్ఞతలు

—పి. సత్యవతి



సీతా మాలక్ష్మి" చిత్రంలో చంద్రమోహన్, తాళ్ళూరి రామేశ్వరి

ఆవిడగారు ఇల్లంతా తిరిగిచూసి అమ్మాజీ గారి అభిరుచిని చాలా మెచ్చుకున్నారు. ఆంధ్రుల ఆదరణల్ని, అతిథి మర్యాదల్ని అభివర్ణించేరు. ఆ పైన వినోద్ బాబుగారు అతిథిగారిచేత రాయల్ సాల్యూట్ మూత తీయించి, ఛీర్స్ చెప్పేరు. సతిమణిగారు ముందు కొంచెం మొహమాట పడ్డా. "వినోద్ మనవాడే-మనకి చాలా మంచి ఫ్రెండు" అని భర్తగారి హామీ పుచ్చుకుని. గ్లాసు అందుకున్నారు. అమ్మాజీగారు వినోద్‌బాబుగారి మొహంలోకి చూసేరు. వారు చాలా సీరియస్ అయిపోవడం గ్రహించి ఫ్రిజ్‌లో నుంచి బత్తాయి రసం తెచ్చుకుంటూ, "ఎంత మోడ్రన్ అయినా ఆంధ్రలో గృహిణులు ఇంకా అంత ఎత్తుకి ఎదగలేదని-" సంజాయిషీ యిచ్చేరు.

వినోద్‌బాబుగారు సాధారణంగా చాలా సీరియస్‌గా వుంటారు - కానీ పార్టీలో మాత్రం వారి నవ్వు రెండు సందుల అవతలకి కూడా వినబడుతుంది - అమ్మాజీ గారికి కూడా ఇంగ్లీషు జోకులు కొన్ని వచ్చును. అవి ఆవిడ చాలా జాగ్రతగా దాచుకుని ఇలాంటి సందర్భాల్లో వాడుతూ వుంటుంది.

వారి పిల్లలు మమత, మనోజ్‌బాబు ఈ చిన్న పట్నంలోని పెద్ద స్కూల్లో చదవడం ఇష్టంలేక. పెదపట్నంలోని పబ్లిక్‌స్కూల్ బోర్డింగ్‌లో వుండిపోయేరు.

"ఇక్కడ ఎన్విరాన్‌మెంటు బాగుండదు" అని అమ్మాజీగారు అతిథిగారి సతిమణితో చెప్పేరు.

చికెన్ ఫ్రై. ఫిష్ కట్‌లెట్సు, జీడీపప్పులు. ప్లేటతో తెచ్చిపెడుతున్నాడు ఫ్రిజ్‌లో నుంచీ నీళ్ళ సీసాలు తెస్తున్నాడు. సిగరెట్లు అందిస్తున్నాడు - ఐస్ వేస్తున్నాడు - నడుస్తున్నాడు, పరుగెత్తుతున్నాడు.

చాలా స్మార్ట్‌గా వుండడానికి ప్రయత్నిస్తున్నాడు. అరచేతిలో గాయం మంట. కడుపులో ఆకలిమంట. అన్నంవుంది కానీ తినడానికి 'టైం' లేదు. ఓ చెంప ఇంట్లో పార్టీ అవుతుంటే తనిక్కడ భోజనంచేస్తూ కూర్చుంటే ఎలా? అమ్మాజీగారికికూడా ప్రొద్దుటి నుంచీ "టైం" లేదు. కాని వారు అలాగే వీలుచేసుకుని భోజనం చేసేరు. కాఫీ పుచ్చుకున్నారు- వడ్డించిన పదార్థా లన్నీ కుదిరాయో. లేదోనని రుచి చూసేరు-

## దీపావళి శుభాకాంక్షలు!

ఆంధ్రాలో అత్యాధునికమైన
పెద్ద మెకనైజ్డు బేకరీ

పిండి కలపడం నుండి.... ప్యాక్ చెయ్యడం వరకూ అన్నీ ఆటోమేటిక్ మెషీన్లపై జరుగుతున్నాయి.

చేతితో అంటకుండా ప్రతి పనీ అత్యాధునికమయిన మెషీన్లపై ఎంతో పరిశుభ్రంగా జరుగుతుంది.

రోజుకు 25,000 బ్రెడ్‌లు (400 గ్రాములవి) తయారు చేయగలం.

మా పనితనం వెనుక పది సంవత్సరాల అనుభవం, నైపుణ్యం ఉంది.

మన "ఈస్ట్రన్ నేవల్ కమాండ్"కు మేం సప్లయిదారులం.

రోజుకు రెండున్నర టన్నుల 'సన్ షైన్' బిస్కట్లు తయారుచేసే సెమీ ఆటోమేటిక్ ఫ్యాక్టరీ ఉంది.

మిల్క్ బ్రెడ్, బ్రౌన్ బ్రెడ్, సేండ్‌విచ్ బ్రెడ్, ఫ్రూట్ బ్రెడ్, బన్‌లు, క్రీమ్ రోల్స్, కేకులు, కరకరలాడే కమ్మని బిస్కట్లు తయారౌతున్నవి.

ప్రత్యేకంగా మీ కోసం :
బర్త్‌డేలకూ, వెడ్డింగ్‌లకూ పెద్ద అందమయిన కేకులు తయారు చేయడంలో సిద్ధహస్తులం....

ఫోనులు : ఆఫీసు : 3344
ఫ్యాక్టరీ : 8161

# శారదా బేకరీ,

సాలిపేట రోడ్డు,
విశాఖపట్నం-530 002.

పోవడం సుబ్బులుకే, "విజయవాడ్నుంచో"కి ఇన్ని టికెట్లు చేసి తోడ్పామన్నా, 'మైమ్' తెర తోయిందావికతే.... అంతా చీకటిగా తోయింది.

పాత సినిమా కాదు రాకముందే నిద్ర లేపింది. అప్పుడే మొదటాట సినిమా వదిలేరు. ఇంకా పార్టీకి అంతెవ్వుడో తెలీదు. ఆ వచ్చిన విచిత్రటాపిక జాకెట్టుకే చేతుల్లేవు. ఆవిడ చేతులు విచిత్రంగా, సున్నంగా సుందరంగా కలిపున్నాయి. మూతికి విచిత్రంగా రంగు పట్టించింది. మగాళ్ళతో సమంగా తాగేస్తోంది. సినిమాతో జ్యోతి

"గ్రాండ్ స్లామ్ జరదార్
వినోద్ – ఆప్ తో బహూత్
అరచేతితో మంట – కళ్ళమంట – కడుపు మంట –

దీపాయమీద ప్లేట్లల్లో మిగిలిపోయిన ఫ్రైడ్ రైస్, ఫిష్ కట్లెట్ – జీడిపప్పు – డైనింగ్ టేబిల్ మీద డిషెస్‌తో పదార్థాలు – పన్నెండు – ఒకటి – రెండు.

"ఒరేయ్ ఆ గ్లాసుతో కొంచెం వాటర్ పెయ్ –"

"ఈ ప్లేట్ తోవతు పెట్టెయ్ –"

"ఓ బాటిల్ నీళ్ళు –"



"మగువ మోజంతా, కాంచనంబుపు

చిత్రకారుడు : శ్రీ వెల్లటూరి పూర్ణానందశర్మ

తక్కువైతే తీసుకున్నాడు వాడు. కళ్ళు మూసుకుపోతున్నాయి. జాగ్రత్తగా. తొందరగా, మంత్రంగా పని చెయ్యాలి.

ప్లేట్లు – గ్లాసులు – బాసు – నీళ్ళు – తోవతిక్కే, టిఫినుకే – గంటలు పది. పన్నెండూ పన్నెండూ –

వినోద్ బాబుగారు వచ్చారా హిందీలో ప్రతీమిటాడుకున్నారు. "డార్ ఏక్ సాత్"

"సహీ – సహీ" అంటోంది అతిథిగారి సతీమణి. ఆవిడ మాటలు ముద్దగా వస్తున్నాయి.

"బాండే ఆనా – హమారే ఘర్ మే రహానా."

గ్రాయింగ్ రూంలో మరల డైనింగ్ హాల్లోకి వచ్చేరు అతిథులు.

"మా భోజనం అయ్యేలోగా గది శుభ్రం చెయ్యాలి." అమ్మాజీగారి ఆర్డర్.

సిగరెట్లు, ఖాళీ సీసాలు, ప్లేట్లు శుభ్రంగా త్వరగా, జాగ్రత్తగా 'స్మోకర్స్ గా' – నిద్ర, మంట – మంట – ఆ మోత్క గ్లాసులు కాతా కరిడు – జన్మలో చూడలేనంత – విన్ని నెలలా జీతమంత – ఎంత – ఎంత – ఈసు గ్లాసులు – విప్పటి దబ్బుకు శుభ్రంచెయ్యాలి. ఇంకా శుభ్రాంలు శుభ్రం!

"మీరు ఇల్లు బాగా జాగా పొందుకున్నారు – అతిథి మర్యాదలు బాగా చేసేరు.

మీరు చాలా మంచి గృహిణి – ఆంధ్రుల ప్రతినిధి – మీ మర్యాదలు వేరు." అని ఇంగ్లీషులో అమ్మాజీగార్ని పొగిడేరు అతిథులు – గ్లాసులు వాసన ఖరీదైన విస్కీ వాసన–బాటిల్ తమాషాగా వుంది. బాటిల్ జాగ్రత్తగా కడగాలి – పగిలితే అమ్మో – అదెంత ఖరీదు–ఖరీదు ఖరీదు అన్నీ ఖరీదే చేతిలో గాయానికి ఖరీదు లేదు.

భోజనాలయాయి. డ్రాయింగ్ రూం శుభ్రం, వీడ్కోలు అంతులేని వీడ్కోలు, షేక్ హాండ్‌లు ఎన్నిసార్లు వెనక్కీ ముందుకీ థాంక్స్‌లు– కొన్ని వందలు– బహూత్ షుక్రియాలు ఎన్నో– కారు దగ్గరకీ– బయటకీ కంచి పట్టు చీరెలో చేతుల్లేని జాకెట్టు అమ్మగారు– చీరె చాలా బాగుంది. వెరీ నైస్– పళ్లూ, పువ్వులూ– తాంబూలం– పట్టుచీరె– సతీమణిగారు చిరునవ్వులు చిందించేరు.

"ఐ విల్ డెఫినెట్లీ కన్సిడర్ యువర్ కేస్ మిస్టర్ వినోద్."

మళ్ళీ షేక్ హాండ్‌లు – మళ్ళీ థాంక్స్‌లు, మళ్ళీ షుక్రియాలు– ఆహ్వానాలు–ఓకేలు మూడు నాలుగు గంటలు డైనింగ్ హాలు బాగు–శుభ్రంగా, తొందరగా జాగ్రత్తగా–

"నువ్వు బి.పి. పేషంటువి నువ్వు పడుకో. శాళాలు నే చూస్తా" భార్యగారిని ఆదరించేరు వినోద్ బాబుగారు.

డైనింగ్ హాలు బాగు– డిన్నర్ సెట్ చాలా ఖరీదు– ఎంతో జాగ్రత్తగా– చాలా తొందరగా చక్కగా శుభ్రంగా ఎక్కడి వక్కడ సర్దాలి.

అరచెయ్యి మంట– నిద్ర– కడుపు మంట.

గంటలు అయిదు– పాల సీసాలు.

"తక్కినవన్నీ నే జూసుకుంటా. పాలకెళ్లు అయిపోతాయి" సుబ్బులొచ్చింది.

డైనింగ్ టేబిల్ మీద మిగిలిన పదార్థాలన్నీ పోగుచేసి సర్దుకొంది.

పాల పీసాలొచ్చేయి– అమ్మగారు నిద్ర లేవలేదు– కళ్ళు మంట– చెయ్యిమంట– కడుపు మంట.

"తినడానికి నాకేం లేవా?"

సుబ్బులు కయ్‌మంది– "నిన్నటి నుంచి తింటూనే వుండావ్‌గా– అదంతా పాలక ఇయ్యికూడా నీకేనా– టేబిల్ మిద మిగిలిన య్యన్నీ అమ్మగారు నన్నే ఎత్తుకు



"స్వర్గసీమ"లో మంజుల

పొమ్మన్నారు." అంది.

వళ్ళు మండింది. నీరసంతో నిద్రొచ్చింది– పడుకున్నాడు– గాలి చల్లగా వచ్చింది– నిద్రొచ్చింది హాయిగా చల్లగా– ధన్ మని నడుంమీద పడింది తన్ను.

ఎండ చురుక్కుమంది.

"ఎదవ సచ్చినోడా ఇంకా నిద్రా ఇప్పుడెంత టైమో తెలుసా? పదకొండూ– మాతో పాటూ నువ్వూ పడుకుంటావా?"

అమ్మగారు నోట్లో బ్రష్‌తో వచ్చేరు.

"నిన్న డెబ్భై రూపాయల గ్లాసు పగలేసి– ఇయ్యాళ పదకొండింటిదాకా పడుకుంటావా! బొత్తిగా భయంలేదు– మీ అమ్మకి కబురెట్టాలి్నే– వచ్చి కనుక్కుంటుంది" సుప్రభాతం రోజూ అలవాటే–

లేచాడు తినడానికేం వుంది. నిన్న మధ్యాహ్నం తన కోసం వంట ఇంట్లో పెట్టిన అన్నం తినడానికి టైం లేకపోయింది.

అమ్మగారికి కోపం వస్తుంది– "పదార్థాలు 'వేస్ట్' కాకూడదు. దేశంలో జనం భోజనంలేక ఎంగిలాకుల కోసం ఎగబడుతూంటే–ఎగ్ కర్రీలూ, సాంబార్లూ వేసి ఇచ్చిన అన్నం అలా మురగపెట్టి పారేస్తారా? తినడానికే టైం లేకుండా ఏం చేశావ్–నేనెంతపని చేశాను. నేను భోజనం మానేశానా? నీకు ఒకటేపని. నాకు పదహారు పన్లు–వెళ్ళి ఆ అన్నమే తెచ్చుకుని తిను ఆహార పదార్థాలు వేస్టుకావడాన్ని

నేను సహించను — అదిచూస్తే నా వళ్ళు జలదరిస్తుంది- నా కేడుపొస్తుంది-" అని అమ్మగారు కళ్ళ వొత్తుకుంటారు.

అన్నం వాసన-కడుపులో తెమిలి వాంతి వచ్చింది.

"ఎంత సుకుమారమో చూడండీ ఎదవ సచ్చినోడికీ — వాళ్ళింట్లో వీడు వేడివేడిగా వండించుకుని తింటాడు కాబోలు" అని వెక్కిరించి భర్తతో ఫిర్యాదు చేసింది.

"బాస్టర్డ్" అని ముద్దుగా పిల్చి బిజీగా వెళ్ళిపోయేరు అయ్యగారు. ఆ తరువాత డెబ్బై రూపాయల గ్లాసు పగిలిన కేసు విచారణ ప్రారంభం అయింది.

గ్లాసు పగిలిన విషయం నిర్వివాదాంశం కదా-అది ముద్దాయి అంగీకరించక తప్పదు. అంగీకరించేడు. మరి దానికేమిటి శిక్ష? నెలకీ పది రూపాయల చొప్పునఏడు నెలలు వాడికి జీతం యివ్వకూడదు—డెబ్బై రూపాయలు ఆఫ్టరాల్ లెక్కలోవి కావు. కానీ వృద్ధిలోకి రావలసినవాడు, భావిభారత పౌరుడూ అయిన "ఎదవ సచ్చినోడికి" క్రమశిక్షణ నేర్పడం, పని నేర్పడం తన కర్తవ్యం కనుక, వాడి మంచి కోరుతూ ఈ శిక్ష విధించాల్సివచ్చింది. ఆ సంగతి వీడి తల్లికి కూడాచెప్పింది అమ్మాజీ-అది నిజంగా శిక్ష కాదనీ, కేసుని మళ్ళీ పైకోర్టుకి తీసుకు వెడితే శిక్ష రద్దుచేసే అవకాశం వుందనీ 'ఎదవ సచ్చినోడి' తల్లికి తెలుసు- డబ్బు కన్న ఆ అమ్మగారికి తన శరీరంమీద ఎక్కువ ప్రేమని తెలుసు. ఆ శరీరాన్ని ఏ మాత్రం కష్టపెట్టవలసివచ్చినా ఆవిడ సహించదని కూడా తెలుసు- అందుకోసం ఎదవ సచ్చినోడి శిక్ష తగ్గించడమో, రద్దు చెయ్యడమో తప్పనిసరి అని గ్రహించలేనిదికాదు.

అమ్మగారి అహాన్ని సంతృప్తిపరచడమే శిక్ష రద్దుచెయ్యడానికి లంచం అని ఎన్నోసార్లు అనుభవపూర్వకంగా గ్రహించింది. అందుకోసమని వస్తూనే ఆవిడ కాళ్ళు పట్టుకుంది. కొడుకుని రెండు తన్నులు తన్నింది వీపుమీద కసితీరా గుద్దింది. వాణ్ణి అమ్మగారు కొట్టడానికి సందేహిస్తారని దానికి తెలుసు. కొట్టాలని ఆవిడ మనసులో ఎంతో ఉబలాటపడుతోందనీ తెలుసు. అందుకోసం ఆవిణ్ణి శ్రమపెట్టకుండా ఆ పని తనే చేసి ఆవిడకి సాయపడింది. అందు మీద అమ్మగారు కొంచెం శాంతించేరు.

"మీకు డెబ్బై రూపాయలంటే డెబ్బై పైసలమ్మగారూ-మాకదే డెబ్బై లచ్చలు-ఈసారి కొగ్గేయండి — ఇకమీదట సానా జాగరత్తగుంటాడు" అని బ్రతిమిలాడి హామీ యిచ్చింది.

"పోనీ సగమైనా కట్టుకో- ఎంత చెట్టుకంతగాలి-" అని ఓ మెట్టు దిగుతూ, మళ్ళీ బెట్టుసరి చేసింది అమ్మగారు.

వాడు లేనిదే దినం గడవడం దుర్భరం అని అమ్మాజీకి తెలుసు- చిన్నప్పటినుంచీ అమ్మాజీకి బెడ్ కాఫీ అలవాట్లు — ఇంకా ఎన్నో ఎన్నో అలవాట్లు-పనంటే ఇష్టం వుండదు. ఇప్పుడు బ్లడ్ ప్రెషర్-గుండెదడ- వాడు చాలా అవసరం. మార్కెట్లో ఏదైనా బ్లాక్‌లోనైనా డబ్బు పారేసి కొనుక్కోవచ్చుగానీ, పని కుర్రాళ్ళు దొరకడంలేదు. వెధవలు తెలివిమీరిపోయారు. వీడు పాపం నోరెత్తడు.

తల్లి తన కష్టాలు ఏకరువుపెడుతోంది. అమ్మగారి దయాగుణాన్ని ప్రశంసిస్తోంది. వాడు వింటున్నాడు. వాడి కళ్లు మండుతున్నాయి. వాడి గాయం మండుతోంది. అప్పుడు వాడి గుండెకూడా మండింది.

"ఒరేయ్ ఆ అన్నం మీ అమ్మకిచ్చెయ్‌రా- పాపం నిన్నటి మంచీ కూడు లేదంట, నువ్వు మేం తిన్నాక తిందువులే" అంది అమ్మాజీ జాలిగా. బీదల కష్టాలంటే ఆవిడకి కడుపు తరుక్కుపోతుంది. విని భరించలేరు, బి. పి. పెరుగుతుంది, అందుకని ఇంక చెప్పొద్దన్నారు.

అన్నం తల్లికిచ్చేడు.

తల్లి దాన్ని అమ్మగారు చూడకుండా డబ్బాలో వేసింది. కొడుక్కి కొనుక్కు తినమని అర్ధ రూపాయిచ్చింది. పని మానుకో వద్దని మరీ మరీ చెప్పింది.

అమ్మగారి భోజనాలిప్పుడే కావు. రెండో, మూడో. ఆవిడ డైనింగ్ టేబిల్ దగ్గర కూర్చుని కాఫీ త్రాగుతోంది. పన్నెండుగంటలు కొడుతోంది గడియారం.

వళ్ళంతా మంటలు — సెగలు-పొగలు- కళ్ళ ముందంతా మంటలు- కడుపులో మంటలు-

జేబు తడుముకున్నాడు. ఐదు రూపాయల కాగితం- అతిధిగారు బాత్ రూం చూపించమంటే తీసుకెళ్ళేడు రాత్రి-అక్కడిచ్చేడు- ఏమిటో ఇంగ్లీషులో అన్నాడు. వీపు తట్టేడు. ఎవరూ చూడకుండా యిచ్చేడు.

ఐదు రూపాయల కాగితం- బిస్కులు — రైళ్ళు — అమ్మాజీగార్ని చూసేడు — కాఫీ తాగుతూంది-కదిలేడు—గేటు దాటేడు.

ఎండ నడినెత్తి కొచ్చింది. ఎండ చురుక్కుమంది. ఎండ బావుంది. బయట బావుంది-నడిచేడు- వెనక్కి తిరక్కుండా నడిచేడు. నడక బావుంది- అంతా బావుంది.

★



# రచనా - లహరి

*(శిక్షణా కేంద్రం)*

నిర్వహణ : మేఘశ్యామ్

కథలూ-నవలలు వ్రాయడం ఎలా?

ఈ అంశంపై ఆరు నెలల పోస్టల్-ట్యూషన్ ద్వారా అందరికీ సులభంగా అర్థమయ్యే పద్ధతిలో 'కోర్స్' రూపొందించబడినది.

ఉత్సాహవంతులైన సాహితీ ప్రియులు తమకు కావలసిన ఇతర వివరములకు సొంత చిరునామాగల కవరు (25 న. పై.) జతపరుస్తూ వెంటనే వ్రాయండ.

అనేకమంది సభ్యులు వివరంగా (బయో-డేటా) వ్రాయుటకూ, ఫీజ్ తయారు చేసుకొనుటకు మరికొంత కాలవ్యవధి కావలెనని కోరినందున లోగడ నిర్ణయించినట్లు డిసెంబర్ మొదటి వారంలోగాక జనవరి మొదటి వారంలో 'కోర్స్' శిక్షణ పాఠ్యాంశాలు ప్రారంభం కాగలవని మిత్రులు గమనించగలరు.

మేఘశ్యామ్.

శ్రీ బాలాజీసదన్ (8-8/6). ఖమ్మం (A.P)